




# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 24 | సంచిక : 65 | ది. 07-05-2025 | విజయవాడ | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ. 1/-


## మిస్ వరల్డ్ పోటీలు వీవీఐపీల కోసం మాత్రమే కాదు..

### సామాన్యులు కూడా రావొచ్చు: జయేష్ రంజన్

**విజయవాడ, మే 6 (వార్తా ప్రభ ప్రతినిధి)** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న "మిస్ వరల్డ్" పోటీలు వీవీఐపీల కోసం మాత్రమే కాదని, సామాన్యులు కూడా రావొచ్చని సీఎంవో స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్ చెప్పారు. మిస్ వరల్డ్ పోటీలు మే 10న ఆఫిషియల్?గా ప్రారంభం అవుతాయని, ఆసక్తి ఉన్నవాళ్ళు టూరిజం వెబ్ సైట్?లో రిజిస్టర్ చేసుకుని పాస్ కలెక్ట్ చేసుకోవాలని ఆయన సూచించారు. తెలంగాణ ఫుడ్, కల్చర్, హాస్పిటాలిటీని ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పబోతున్నామని, మన టూరిజం మరింత అభివృద్ధి చెందుతుందని జయేష్ రంజన్ వివరించారు.

# 20లక్షల ఉద్యోగాల కల్పనలో మరో మైలురాయి!

**-మే 8న శ్రీసిటీలో ఎల్ జి యూనిట్ కు మంత్రి లోకేష్ భూమిపూజ - రూ.5,001 కోట్ల పెట్టుబడి.... 2వేలమందికి ఉద్యోగావకాశాలు -రూ.839 కోట్లతో మరో 5 అనుబంధ యూనిట్లు -యువగళం కీలక హామీ అమలుకోసం లోకేష్ అవిశ్రాంత కృషి**



**అమరావతి: మే 6 (వార్తా ప్రభ ప్రతినిధి)**రాయలసీమలో మరో కీలక ప్రాజెక్టుకు రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ శుక్రవారం న భూమిపూజ చేయనున్నారు. అంతర్జాతీయ స్థాయి గృహోపకరణాల తయారీ సంస్థ ఎల్ జి ఎలక్ట్రానిక్స్ సంస్థ తిరుపతి సమీపంలోని శ్రీ సిటీలో వచ్చే ఆరేళ్ళ లో వివిధ దశల్లో రూ.5,001 కోట్ల వ్యయంతో తమ యూనిట్ ఏర్పాటు చేయబోతోంది. 2024 సెప్టెంబర్ లో జపాన్ నుండి వచ్చిన ఎల్జీ కంపెనీ ప్రతినిధులతో మంత్రి లోకేష్ భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్ లో అమలు చేస్తున్న ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ పాలసీలు, రాయలసీమ ను ఎలక్ట్రానిక్స్ హబ్ గా మార్చడానికి చేస్తున్న కృషి, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కోసం తీసుకుంటున్న చర్యల గురించి కంపెనీ ప్రతినిధులకు వివరించారు. మంత్రి లోకేష్ చొరవతో రాష్ట్రంలో తమ యూనిట్ నెలకొల్పేందుకు ఎల్ జి ఎలక్ట్రానిక్స్ ముందుకు వచ్చింది. ఫ్రిజ్ లు , వాషింగ్ మెషిన్లు, ఏసీలు తో పాటు ఇతర ఎలక్ట్రానిక్స్ పరికరాలు ఎపిలో కొత్తగా ఏర్పాటుచేసే యూనిట్ లో తయారవుతాయి. ఎల్ జి సంస్థ తమ ఉత్పత్తులకు అవసరమైన విడి భాగాలను వేరే దేశాల నుండి తీసుకురావడం కాకుండా ఇక్కడే కంప్రెసర్, మోటార్ కంప్రెసర్, హీట్ ఎక్స్ చేంజర్ భాగాలను ఆంధ్రప్రదేశ్ లోనే తయారు చేయనుంది. శ్రీసిటీలో ఏర్పాటుచేసే యూనిట్, అనుబంధ కంపెనీల ద్వారా రాబోయే ఆరేళ్లలో యువతకు 2వేల ఉద్యోగాలు లభిస్తాయి. రూ.839 కోట్లతో మరో 5 అనుబంధ యూనిట్లు ఆరేళ్లలో ఏర్పాటు కాబోతున్నాయి. ఎన్నికల అవసరాల కోసం అడ్డగోలు హామీలు ఇచ్చి, గద్దెనెక్కాక ప్రజలకిచ్చిన మాటను తుంగలోతొక్కి విచ్చలవిడి దోపిడీ పర్వానికి తెరలేపి విశ్వరూపం చూపిన అరాచక పాలకులను గత అయిదేళ్లలో చూశాం. సాంప్రదాయ రాజకీయ నేతలకు భిన్నంగా ఎన్నికల్లో గెలిచిన మరుసటి రోజునుంచి అనునిత్యం ప్రజల్లో ఉంటూ హామీల అమలుకోసం అహర్నిశలు శ్రమిస్తున్నారు యువనేత, రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్. రాష్ట్రంలో ఉన్నత చదువులు చదివిన యువత స్థానికంగా ఉద్యోగాల్లేక పొరుగు రాష్ట్రాలకు వలసబాట పట్టిన పరిస్థితులను యువగళం పాదయాత్రలో ప్రత్యక్షంగా చూసిన యువనేత లోకేష్... అధికారంలోకి వచ్చిన అయిదేళ్లలో యువతకు 20లక్షల ఉద్యోగాలు కల్పించి, వలసలను నివారిస్తామని హామీ ఇచ్చారు. ఆ హామీ అమలుకు అధికారం చేపట్టిన తొలిరోజు నుంచే ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నారు. ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రిగానే గాక కీలకమైన ఉపాధి కల్పన సబ్ కమిటీ చైర్మన్ గా వ్యవహరిస్తున్న లోకేష్ రాష్ట్రానికి పెట్టుబడులు, యువతకు ఉపాధి కల్పనపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఇందులో భాగంగా కేవలం 5 నెలల్లోనే శ్రీసిటీలో ఎల్ జి యూనిట్ ఏర్పాటు అవసరమైన అన్ని అనుమతులు, రాయితీలు ఇచ్చి కంపెనీ ఏర్పాటుకు మార్గం సుగమం చేసారు.రాష్ట్రంలో గత అయిదేళ్ల విధ్వంసక పాలనలో పెట్టుబడిదారుల్లో దెబ్బతిన్న విశ్వాసాన్ని పునరుద్దరించి వారిని రప్పించేందుకు మంత్రి లోకేష్ అవిశ్రాంతంగా కృషిచేస్తున్నారు. చంద్రబాబునాయుడు బ్రాండ్ తో ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ స్థాయి సంస్థలకు, పెట్టుబడిదారులకు గమ్యస్థానంగా మార్చేందుకు చర్యలు చేపడుతున్నాయి. ఇందులో భాగంగా గత 11నెలల్లో 8లక్షల కోట్ల పెట్టుబడులు, 5లక్షల ఉద్యోగాలు కల్పించేలా వివిధ కంపెనీలు ఎపి ప్రభుత్వంతో ఎంఓయులు చేయడంలో కీలకపాత్ర వహించారు. లోకేష్ చొరవతో ఆర్సెలర్ మిట్టల్, బీపీసీఎల్, టిసిఎస్, ఎన్టిపిసి, టాటా పవర్, రిలయన్స్ సిబిజి ప్లాంట్స్ వంటి ప్రధాన సంస్థలు పెద్దఎత్తున రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. ఇటీవల కృష్ణాజిల్లా మల్లవల్లిలో హిందూజా గ్రూప్ అశోక్ లేలాండ్ వాహనాల తయారీ యూనిట్ ఉత్పత్తి ప్రారంభించింది. గతనెలలో ప్రకాశం జిల్లా కనిగిరిలో రిలయన్స్ సిబిసి ప్లాంట్ కు మంత్రి లోకేష్ భూమిపూజ చేశారు. రాష్ట్రంలో రిలయన్స్ గ్రీన్ ఎనర్జీ రూ.65వేల కోట్ల విలువైన 500 యూనిట్లు ఏర్పాటు చేయబోతోంది. రాష్ట్రానికి వచ్చే పెట్టుబడిదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అనుమతులు మంజూరు చేసేందుకు ఎకనమిక్ డెవలప్ మెంట్ బోర్డును బలోపేతం చేశారు. అమెరికా, దావోస్ పర్యటనల సందర్భంగా వందలాది పారిశ్రామికవేత్తలకు కలిసిన మంత్రి లోకేష్... రాష్ట్రంలో అనుకూలతలను వివరించి పెట్టుబడులు పెట్టాల్సిందిగా ఆహ్వానించారు. రాష్ట్ర రాజకీయాల్లో యూత్ ఐకాన్ గా పేరొందిన యువనేత లోకేష్... వారి కలలను సాకారం చేసేందుకు ప్రణాళికాబద్ధంగా, చిత్తశుద్ధితో ముందుకు సాగుతున్నారు.

# రాష్ట్రంలో 13 ఉమ్మడి జిల్లాల్లో అబ్దుల్ కలాం విగ్రహాలు

### వైబ్రంట్స్ ఆఫ్ కలాం సంస్థ ఏర్పాటు చేస్తున్న విగ్రహ ఆకృతులను ఆవిష్కరించిన సిఎం చంద్రబాబు



**అమరావతి: మే 6 (వార్తా ప్రభ ప్రతినిధి)–** వైబ్రంట్స్ ఆఫ్ కలాం అనే సంస్థ రాష్ట్రంలోని 13 ఉమ్మడి జిల్లాల్లో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం విగ్రహాలు ఏర్పాటు చేస్తోంది. తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మంకు చెందిన వైబ్రంట్స్ ఆఫ్ కలాం సంస్థ వ్యవస్థాపకులు విజయ్ కలాం నేతృత్వంలో ఈ విగ్రహాలు ఏర్పాటు అవుతున్నాయి. రాష్ట్రంలో ఏర్పాటు చేసే ఈ విగ్రహాలను ముఖ్యమంత్రి చంద్రబాబుకు చూపించేందుకు సచివాలయానికి తీసుకుచ్చారు. ఈ సందర్భంగా అబ్దుల్ కలాం విగ్రహ ఆకృతిని సీఎం చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విజయ్ కలాం మాట్లాడుతూ...పదేళ్లుగా దేశ వ్యాప్తంగా అబ్దుల్ కలాం పేరు మీద వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. అబ్దుల్ కలాం స్ఫూర్తితో తాను సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో 25 చోట్ల 'గ్రేట్ ఇండియన్ స్టాట్యూస్' పేరుతో 20 అడుగుల ఎత్తుతో విగ్రహాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా విజయ్ కలాంను సీఎం చంద్రబాబు అభినందించారు. భారతదేశ క్షిపణి పితామహుడు అబ్దుల్ కలాం అని, రాష్ట్రపతిగా దేశానికి అత్యున్నత సేవలు అందించారని కొనియాడారు. అబ్దుల్ కలాంతో తనకున్న అనుబంధాన్ని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మాజీ ఎమ్మెల్సీ టీడీ జనార్ధన్, సంస్థ సభ్యులు శివ, భాస్కర్, శ్రీను, రంజిత్, శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ బిర్యానీ నుంచి ఇరానీ చాయ్ వరకు.. ఆహారం అద్భుతం - మిస్ ఇండియా నందిని గుప్తా



**హైదరాబాద్:మే 6 (వార్తా ప్రభ ప్రతినిధి)** తెలంగాణ గురించి మాట్లాడిన ప్రతిసారి తనకు గొప్ప అనుభూతి కలుగుతుందని మిస్ ఇండియా నందిని గుప్తా అన్నారు. ఇక్కడి సంస్కృతి, అభివృద్ధి ఎంతో గొప్పగా ఉంటాయన్నారు. హైదరాబాద్ ఎంతో వేగంగా అభివృద్ధి చెందుతోందన్న ఈ అందాల భామ.. ఇక్కడి ప్రజలు ప్రేమను పంచుతున్నారన్నారు. హైదరాబాదీ బిర్యానీ నుంచి ఇరానీ చాయ్ వరకు ఆహారం అద్భుతంగా ఉటుందని చెప్పారు. పోటీల్లో పాల్గొనే ప్రతి యువతి ఒక గొప్ప లక్ష్యంతో ముందడుగు వేస్తున్నారని చెప్పారు. మరోవైపు, మిస్ వరల్డ్ పోటీలకు హైదరాబాద్ సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది. పోటీల్లో పాల్గొనేందుకు అందాలభామలు భాగ్యనగరానికి చేరుకుంటున్నారు. వందకు పైగా దేశాల నుంచి వచ్చే సుందరీమణులకు స్వాగతం పలికేందుకు శంషాబాద్ విమానాశ్రయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ నేపథ్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఈవెంట్‌లో పలువురు ప్రముఖులు మాట్లాడారు.**మిస్ వరల్డ్ పోటీలు రాష్ట్రానికి గర్వకారణం: మంత్రి జూపల్లి** తెలంగాణలో మిస్ వరల్డ్ పోటీలు జరగడం రాష్ట్రానికి గర్వకారణమని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఈ పోటీల కోసం వస్తున్న ప్రతి ఒక్కరికీ గొప్ప అనుభూతిని పంచేలా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. మిస్ వరల్డ్ గ్లోబల్ యూనిట్‌కి వేదిక అన్న ఆయన మన రాష్ట్ర సంప్రదాయం, పర్యాటక ప్రాముఖ్యతను ప్రపంచానికి చాటేందుకు ఇదో చక్కని అవకాశమన్నారు.

# యోగా ఛాంపియన్షిప్ లో యల్.బి.ఆర్.సి.ఈ విద్యార్థుల ప్రతిభ



**మైలవరం మే 6 (వార్తా ప్రభ ప్రతినిధి)**:అజిత్ సింగ్ నగర్ వివేకానంద సెకండరీ హై స్కూల్ లో ఆదివారం జరిగిన రాష్ట్ర స్థాయి యోగా ఛాంపియన్ షిప్ లో మైలవరం లకిరెడ్డి బాలిరెడ్డి కళాశాల విద్యార్థులు అండర్-15 మరియు అండర్ 22 బాలుర కేటగిరిలో యమ్.గౌతమ్ స్వర్ణపతకం, జి .షణ్ముఖ్ రజత పతకం అలాగే సిహెచ్ . అనురాఘవ కాంస్య పతకాలను కైవసం చేసుకున్నారు.బాలికల కేటగిరి లో కె.భవాని రజత పతకం సాధించారు. వీరు వచ్చే నెల 6 నుంచి 8వ తేదీ వరకు కోల్ కత్తా లో జరిగే జాతీయ స్థాయి యోగా ఛాంపియన్షిప్ కు అర్హత సాధించారు.ఈ సందర్భంగా ద్యార్థిని విద్యార్థులను వారికి శిక్షణ ఇచ్చిన యోగా మాస్టర్ మాణిక్యాలరావు ని కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు , వైస్ ప్రిన్సిపాల్ డా.బి.రమేష్ రెడ్డి , అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.

# చంద్రగిరిలో ....అడ్డుకట్ట వెయ్యలేని అధికారులు



**చంద్రగిరి :మే 6 (వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రకృతి వనరుల దోపిడీని ఉపేక్షించేది లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పదేపదే హెచ్చరిస్తున్న అక్రమార్కుల తీరు మార్చుకోవడం లేదు. మట్టి ,గ్రావెల్ ,ఇసుక ఇలా ఏ సహజ వనరులైన మాఫియా కొల్లగొడుతుంది. ఎర్ర బంగారంగా పిలవబడే గ్రావెల్ మట్టి అక్రమ రవాణాకు కేరాఫ్ గా చంద్రగిరి మండలం మారింది. తాజాగా చంద్రగిరి మండలం, మఠంపల్లి గ్రామంలో ఉపాధి హామీ నిధులతో ఏర్పాటుచేసిన చెరువు కట్టను భూ బకాసురులు మాయం చేస్తున్నారు. మఠంపల్లి శివాలయం సమీపంలో చెరువు కట్టను గత మూడు రోజులుగా అక్రమంగా జెసిబి లతో అధికార పార్టీ నాయకులు తవ్వేస్తున్నప్పటికీ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. గతంలో కాలువ పూడిక తీసి అలయ సమీపంలో వరద ప్రభావం ఉండకుండా పటిష్ట కోసం ఉపాధి నిధుల ద్వారా కట్టను ఏర్పాటు చేసారని అయితే ఇప్పుడు అదే కట్టపై కన్నేసిన నేతలు జేసీబీ, ట్రాక్టర్ల ద్వారా మూడు రోజులుగా గ్రావెల్ తరలింపు తరలిస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదేమిటని ప్రశ్నించిన గ్రామస్తులపై బెదిరింపులకు పాల్పడుతున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. పలుమార్లు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన , స్థానిక రెవెన్యూ సిబ్బంది అదేమీ లేదంటూ ఉన్నతాధికారులకు నివేదిక ఇస్తున్నారని ప్రజల మండిపడుతున్నారు. ఇదే అదునుగా చూసుకొని ప్రభుత్వ భూమిని ఆక్రమించుకోవడం కోసం ఇలా ఉపాధి నిధులతో ఏర్పాటు చేసిన మట్టిన దోచుకోవడంపై గ్రామస్తులు మండిపడుతున్నారు. గ్రామస్తులు మట్టి తోలుతున్న ట్రాక్టర్లను గట్టిగా నిలదీయగా నీటి తొట్టె నిర్మాణం కోసం గ్రావెల్ తరలించామని బుకాయించారని గ్రామస్తులు తెలిపారు. ఇంతలో ఈ విషయం అటు తిరిగి ఇటు తిరిగి మీడియాకు సమాచారం అందగానే హుటాహుటిన మీడియా ప్రతినిధులు అక్కడికి చేరుకోవడంతో జేసీబీ, ట్రాక్టర్లతో ఉడయించారు. అక్రమంగా కట్టను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు మండిపడుతున్నారు. దీనిపై రెవిన్యూ అధికారులను వివరణ కోరగా గ్రావెల్ తరలింపుకి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదన్న రెవెన్యూ అధికారులు తెలిపారు. ఇదివరలో మండలంలో ఇసుక అక్రమ రవాణా పై పత్రికలలో వార్తలు ప్రచురించిన అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. గ్రావెల్ , మట్టి అక్రమ తవ్వకాలపై స్థానికల నుంచి ఫిర్యాదులు వచ్చిన సందర్భాలలో రెవెన్యూ ,పోలీస్, గనుల శాఖ అధికారులు అడపా దడప నాలుగైదు ట్రాక్టర్లు టిప్పర్లు స్వాధీనం చేసుకొని మామ అనిపిస్తున్నారు తప్ప కఠిన చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారులు తమ వైఖరి మార్చుకుంటేనే అక్రమ తవ్వకాలు, రవాణాకు అడ్డుకట్ట పడుతుంది. ఇకనైనా అధికారులు మట్టి మాఫియా పై ఉక్కు పాదం మోపి అక్రమ తవ్వకాలు తరలింపులకు అడ్డుకట్టు వేయాలని ప్రజలు కోరుతున్నారు. అయితే అధికారులు ఏమాత్రం స్పందిస్తారో వేచి చూద్దాం.

# కాబోయే దేశ ప్రధాన రాహుల్ గాంధీ: డి సి సి అధ్యక్షులు గొల్లు కృష్ణ



**హనుమాన్ జంక్షన్, మే 6(వార్తాప్రభ)** కాబోయే దేశ ప్రధాన మంత్రి రాహుల్ గాంధీ అని కృష్ణా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొల్లు కృష్ణ అన్నారు. మంగళవారం సాయంత్రం హనుమాన్ జంక్షన్ లో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో అభిమానం రోజురోజుకు పెరుగుతోందని అన్నారు. ఈ సందర్భంగా మల్లవల్లి గ్రామానికి చెందిన నందూరి శ్రీనివాసరావు కు డి సి సి ప్రధాన కార్యదర్శి గా నియామక పత్రాలు అందించారు. అలాగే మడక లక్ష్మీ నాయుడు కు, కన్నిగంటి రవితేజ కు, షేక్ రఫీ కి సెక్రటరీలుగా నియమిస్తూ ఉత్తర్వులు అందించారు.


# దేవాదాయ ధర్మాదాయ శాఖ

కృష్ణా జిల్లా గూడూరు మండలం, గూడూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ మాధవ స్వామి దేవస్థానమునకు చెందిన భూములు ఈ దిగువన ఉదహరించిన విధముగా టెండర్-కం-బహిరంగ కౌలు వేలం పాట నిర్వహించబడును.

| సంఖ్య | గ్రామం | మండలం | R.S. No. | Extent | స్థలం |
|---|---|---|---|---|---|
| 1. | కంచడం | బంటుమిల్లి మండలం | 85<br>110/1,2<br>87 | 24-57 | గ్రామపంచాయితీ ఆఫీసు, కంచడం<br>ది. 12-05-2025<br>మధ్యాహ్నం గం. 1. 00 లకు |
| 2. | గూడూరు | గూడురు మండలం | 292/1,2 | 19-66 | శ్రీ మాధవ స్వామి దేవస్థానము వద్ద<br>ది. 12-05-2025<br>సాయంత్రం 04-00 గంటలకు |

ఇతర వివరములకు దేవస్థానము అధికారులను సంప్రదించి తెలుసుకోవలెను.

ఇట్లు

గూడూరు

**కలపటపు నవరంగ్ కిషన్**
(ఫౌండరు ఫ్యామిలీ మెంబర్)

తేది : 05-05-2025


# అక్రమ కట్టడాలను నేలమట్టం చేసిన "హైడ్రా"



**శేరిలింగంపల్లి,మే 6 (వార్తాప్రభ):**పోలీస్ బందోబస్తు మధ్య అక్రమ కట్టడాలు నేలమట్టంశేరిలింగంపల్లి లో మరోసారి హైడ్రా కూల్చివేతలు మొదలయ్యాయి. ఈసారి గచ్చిబౌలిలోని సంధ్య కన్వెన్షన్ ప్రాంతంలో ఫెర్టిలైజర్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎంప్లాయిస్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లేఅవుట్?లోని అక్రమ కట్టడాలను నేలమట్టం చేసింది.లేఅవుట్?లో నివసిస్తున్న వారి ఫిర్యాదు మేరకు స్పందించిన హైడ్రా,ఈ ఉదయం రెండు బుల్డోజర్లతో సంధ్య కన్వెన్షన్ సెంటర్?పై విరుచుకుపడింది. సంధ్య కన్వెన్షన్ మినీ హాల్?తో పాటు, వంటగదులు, రెస్ట్?రూమ్?లను కూల్చివేసింది.లేఅవుట్?ను ఆక్రమించి నిర్మించిన రేకుల ఫెన్సింగ్ తొలగించింది. జీప్లస్-2గా నిర్మించిన 3 రేకుల షెడ్లను నేలమట్టం చేసింది. లేఅవుట్? నామరూపాలు లేకుండా రోడ్లు, పార్క్?లను కలుపుతూ ఆక్రమించారని, అందులో తమ ప్లాట్లు కనిపించకుండా నిర్మాణాలు చేపట్టారని ప్లాట్ యజమానులు హైడ్రాకు ఫిర్యాదు



చేశారు. క్షేత్రస్థాయిలో విచారణ జరిపి అక్రమ నిర్మాణంగా నిర్ధారించి సంధ్య కన్వెన్షన్ సెంటర్ నిర్మించిన అనధికారిక కట్టడాలను హైడ్రా నేలమట్టం చేసినట్లు తెలిపారు.

## విద్యార్థులు వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రధాన ఉపాధ్యాయురాలు కె పూర్ణమ్మ**




**భద్రాద్రి కొత్తగూడెం మే 6 (వార్తాప్రభ ప్రతినిధి)**సుజాత నగర్, విద్యార్థులు వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు కె పూర్ణమ్మ తెలిపారు పి ఎం శ్రీ జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉచిత వేసవి శిక్షణ శిబిరం ను సోమవారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏ, ఏ, పి, సి కమిటీ చైర్మన్ చింతలపూడి సుజాత చేతుల మీదుగా శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె పూర్ణమ్మ మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోవిద్యార్థులు ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు సుజాత నగర్ పరిసర ప్రాంతాల బాలికలు బాలురూ 15 రోజుల పాటూ కొనసాగే వేసవి శిక్షణ శిబిరంలో పాల్గొని విద్యార్థులు 8 సంవత్సరాల పిల్లలు నుండి 14 సంవత్సరాల విద్యార్థిని విద్యార్థులకు చదువుతో పాటూ డ్రాయింగ్, క్రాఫ్ట్, కరాటే, డ్యాన్స్, వివిధ రకాల ఆటల పోటీలు, తదితర అంశాలపై శిక్షణ ఇస్తున్నారని క్యాంపుకు హాజరయ్యే విద్యార్థులకు అల్పహారం, పెన్నులు, నోట్ బుక్కులు, అందిస్తామన్నారు ఉపాధ్యాయులు తల్లితండ్రులు తమ పరిధిలో ఉంటున్న విద్యార్థులు శిక్షణకు వచ్చేలా కృషి చేయాలని సూచించారుఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు డి నరసింహారావు స్కూల్ సిబ్బంది యశోద తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వినాయక నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



**కృత్తివెన్ను మే 6 (వార్తాప్రభ ప్రతినిధి)**బంటుమిల్లి: బంటుమిల్లి స్థానిక లక్ష్మీపురం సెంటర్లో మంగళవారం శ్రీ వినాయక నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మండుతున్న వేసవి సందర్భంగా ప్రయాణికులు, పాదచారులు దాహార్తి తీర్చుటకు ప్రతి సంవత్సరం చేసే మజ్జిగ పంపిణీ ఆనవాయితీ ప్రకారం ఈ సంవత్సరం కూడా మజ్జిగ పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బంటుమిల్లి ఎస్ఐ ఏ గణేష్ కుమార్ విచ్చేసి మజ్జిగ పంపిణీ ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయి బ్రాహ్మణ సంఘ నాయకులు మాట్లాడుతూ బంటుమిల్లి మండలంలో శ్రీ వినాయక నాయి బ్రాహ్మణ సంఘం ప్రతి సంవత్సరం మజ్జిగ పంపిణీ మరియు ప్రభుత్వ ఆస్పత్రులలో పేషెంట్లకు అనేక రకాల ఫ్రూట్స్ రొట్టెలు పంచే సేవ కార్యక్రమాలు చేస్తుందని మండలంలో శ్రీ వినాయక నాయి బ్రాహ్మణ సంఘానికి చాలా ప్రజాదరణ వచ్చిందని వారు తెలియజేశారు. యూనియన్ అధ్యక్షులు మాటూరి కుమార్ మరియు పొదిలి వెంకన్న మాట్లాడుతూ బంటుమిల్లి మండలంలో శ్రీ వినాయక నాయి బ్రాహ్మణ సంఘానికి ప్రజాదారణ రావడం చాలా సంతోషంగా ఉందని మరిన్ని సేవా కార్యక్రమాలు యూనియన్ చేపడుతుందని అందుకు కమిటీ వారు అందరూ ఐక్యమత్యంగా ఉంటూ సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మా సంఘంతో పాటు సహాయ సహకారాలు అందించిన ముత్యాల షామియానా వారికి, చిరు వ్యాపారస్తుడు యేసుకి, మరియుకమిటీ కార్మికులకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు ఉపాధ్యక్షులు దేవరపల్లి శ్రీను, సెక్రటరీ మేడూరి శివ సాయిబాబు, ట్రెజరీ ముత్యాలపల్లి దుర్గారావు, జంపాల సాయి, కొమ్మలపాటి సాయి బాలాజీ, కొమ్మలపాటి రవి, నవీన్, స్వామి తదితర యూనియన్ నాయకులు ,కార్మికులు పాల్గొన్నారు.

## ఆన్లైన్ సమస్యలు పరిష్కరించండి

**మైనార్టీ కార్పొరేషన్ ఈ డీ తేదేపా మైనార్టీ నాయకుల వినతి**



**ఇబ్రహీంపట్నం మే 06 (వార్తా ప్రభ ప్రతినిధి)** :మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ కృష్ణా,ఎన్టీఆర్ జిల్లాల ఈ డీ ఫర్జానా బేగం ను మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు టిడిపి మైనార్టీ నాయకులు.ఇటీవల కూటమి ప్రభుత్వం ముస్లిం మైనార్టీ రుణాలు విడుదల చేసిన సందర్భంగా వాటిపై చర్చించి, లబ్ధిదారులు ఆన్లైన్లో కొన్ని సమస్యలు ఎదుర్కొంటున్నారని, వాటిని ఈడి దృష్టికి తీసుకువచ్చారు.ఆమె వాటిపై సానుకూలంగా స్పందించి, లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పరిష్కారం చేస్తామని తెలిపారు. అనంతరం ఫర్జానా బేగం ను వారు శాలువా కప్పి సత్కరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ ఫైజాన్,జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎండి అఫ్సర్, మొహమ్మద్ హాఫిజ్ రహిమాన్, అబ్దుల్ మాబుద్, మైలవరం నియోజవర్గ మైనార్టీ నాయకులు సయ్యద్ ఫరహాన్ పాల్గొన్నారు.

## ఆర్.ఏ, పేట మాజీ సర్పంచ్ వక్కలగడ్డ వితరణతో 200 మందికి అన్న సమారాధన



**హనుమాన్ జంక్షన్, మే 6(వార్తాప్రభ)**ఏలూరు జిల్లా పెదపాడు మండలం అప్పనవీడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవస్థానంలో మంగళవారం సందర్భంగా 200 మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ అన్న దాన వితరణకు బాపులపాడు మండలం రంగయ్య అప్పారావుపేట మాజీ సర్పంచ్ వక్కలగడ్డ చంద్రశేఖర్ రావు వారి కుమారుడు వెంకటేశ్వరావు,దుర్గ లక్ష్మి దంపతులు సహకారం అందించారు.ఈ కార్యక్రమంలో వక్కలగడ్డ లక్ష్మీ, నిజాంపట్నం రాజరాజేశ్వరీ, ఆలయ ఈఓ తారకేశ్వరరావు ఆలయ సిబ్బంది అర్చకులు సేవా బృందం సభ్యులు పాల్గొన్నారు.

## టిజెయు కుత్బుల్లాపూర్ నూతన కమిటి నియామకం





బొల్లమల్ల నర్సింగ్ రావు, అధ్యక్షులు



ఎర్రోజు సత్యం, ప్రధాన కార్యదర్శి

**కుత్బుల్లాపూర్, మే 6, (వార్తాప్రభ)** : తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ కుత్బుల్లాపూర్ నూతన కమిటీని రాష్ట్ర అధ్యక్షుడు కప్పర ప్రసాద్ నియామకం చేశారు. మంగళవారం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లోని గాంధీదర్శన్ లో గ్రేటర్ హైదరాబాద్ టిజెయు అధ్యక్షుడు రామకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నూతన కమిటి నియమించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు కప్పర ప్రసాద్ కాక క్ట మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని, స్వరాష్ట్రం సాధించినథప్పటికీ జర్నలిస్టులకు ఇప్పటికీ న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తంచేశారు. కార్యక్రమం లో పాల్గొన్న సంఘం ప్రధాన సలహాదారులు ఆదాబ్ హైదరాబాద్ పత్రిక ఎడిటర్ వీరమల్ల సరరత్యం గౌడ్ మాట్లాడుతూ జర్నలిరస్టులు విలువలతో కూడిన వార్తలు రాయాలని, చిన్న పెద్ద పత్రికలు అనే బేధం లేకుండా నిబద్ధతతో కూడిన వార్తలు ప్రచురించాలని ఆయన అన్నారు. గాంధేయవాది వాసవోడి ప్రసాద్ మాట్లాడుతూ జర్నలిస్టులు సమాజానికి వాస్తవాలను తెలియజేసే ప్రయత్నం చేయాలని ప్రజల పక్షం నిలవాలని సూచించారు. అనంతరం కుత్బుల్లాపూర్ అధ్యక్షునిగా నియమితులైన బి. నర్సింగ్ రావు మాట్లాడుతూ జర్నలిస్టులకు హెల్త్ ఇన్సూరెన్స్ కార్డులు, ఇంటి స్థలాలు ఇప్పించే దిశగా తన వంతు ప్రయత్నం చేస్తానని అన్నారు. ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సత్యం మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. సంఘం సలహాదారుడు గోగులపాటి కృష్ణమోహన్ మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా పనిచేయాలని, జాతీయ భావాలతో కూడిన జర్నలిస్టులందరిని ఏకంచేసి సంఘాన్ని పటిష్టం చేయాలని అన్నారు. తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ కుత్బుల్లాపూర్ నూతన కార్యవర్గం సలహాదారునిగా గోగులపాటి కృష్ణమోహన్, అధ్యక్షుడిగా బొల్లమళ్ళ నర్సింగ్ రావు, ప్రధాన కార్యదర్శి గా సత్యం చారి, ఉపాధ్యక్షులుగా యం. రజని, జాయింట్ సెక్రటరి మహేష్ చారి, విష్ణు, ఆర్గనైజింగ్ సెక్రటరి గా పర్వేజ్ అహ్మద్, పొలంపల్లి రాము, తోట సూర్య,కోశాధికారి గా యం. ఎన్. చారి, ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ గా సోహెల్ అహ్మద్ లు నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో భైరోజు కిషోర్ చారి, టిజెయు గ్రేటర్ హైదరాబాద్ కోశాధికారి సాయి, వంశి తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి అభివృద్దే ధ్యేయంగా పని చేస్తున్నాము

**సీసీ రోడ్ల శంకుస్థాపనలో శాసనసభ్యులు గాంధీ, కార్పొరేటర్ రాగం నాగేందర్**



**శేరిలింగంపల్లి,మే 6 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధిలో భాగంగా మంగళవారం శేరిలింగంపల్లి డివిజన్ అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు.శేరిలింగంపల్లి డివిజన్ లోగల స్ప్రింగ్ వ్యాలీ లో సుమారు రూ.80 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డు పనులకు పిఏసీ ఛైర్మెన్,శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరేక పూడి గాంధీ తో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. డివిజన్ లో దశల వారిగా సీసీ రోడ్ల పనులను చేస్తున్నామని రోడ్డు నిర్మాణ పనుల్లో స్థానిక కాలనీవాసులు సహకరించాలని కోరారు.కాలనీలలో ఎటువంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకువస్తే వీలైనంత త్వరగా పరిష్కారం చేసే విధంగా కృషి చేస్తామన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమం జోడేడ్ల మాదిరి సాగుతున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ రాజు యాదవ్,ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్,పద్మారావు,గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్,మల్లేష్,స్ప్రింగ్ వ్యాలీ ప్రెసిడెంట్ సాయి చౌదరి,వైస్ ప్రెసిడెంట్ మనోజ్,జనరల్ సెక్రటరీ చైతన్య,ట్రెజరర్ నర్సింహా రెడ్డి,జాయింట్ సెక్రటరీ రాజేష్,అడ్వైసరీ వైభవ్,శ్రీనివాస్,లక్ష్మి ప్రసన్న,లక్ష్మి ప్రియా,రమణి,సమీర,స్ప్రింగ్ వ్యాలీ సొసైటీ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు, సిబ్బంది ప్రభుత్వానికి జవాబుదారిగా పనిచేయాలి

**11వ అదనపు జిల్లా న్యాయమూర్తి సుబ్రహ్మణ్యం**





**గుడివాడ, మే 6 (వార్తాప్రభ ప్రతినిధి)** : రెవిన్యూ అధికారులు, సిబ్బంది ప్రభుత్వానికి జవాబుదారిగా పనిచేయాలని 11వ అదనపు జిల్లా న్యాయమూర్తి, మండల లీగల్ సెల్ సర్వీసెస్ ఆథారిటీ ఛైర్మన్ శ్రీ జి. సుబ్రహ్మణ్యం సూచించారు. మే డే వారోత్సవాల్లో భాగంగా మంగళవారం సాయంత్రం స్థానిక తహశీల్దారు కార్యాలయాన్ని న్యాయమూర్తి సుబ్రహ్మణ్యం సందర్శించారు. తొలుత మండల రెవిన్యూ అధికారి వాసిరెడ్డి రామకోటేశ్వరరావు న్యాయమూర్తి సుబ్రహ్మణ్యంకు పూలమొక్కనిచ్చి సాదరంగా ఆహ్వానించారు. తదుపరి న్యాయమూర్తి కార్యాలయం లోని పలు విభాగాలను, సంబంధించిన సిబ్బందితో మాట్లాడారు. ముఖ్యంగా పౌర సేవల గురించి, అమలు చేసే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఒక దశలో కార్యాలయం శిథిలావస్థకు చేరుకోవడం, పరిసర ప్రాంత పరిస్థితులపై అసహనం వ్యక్తం చేసారు. తరువాత గ్రామ రెవిన్యూ అధికారులు (విఆర్ఓ) లతో మాట్లాడారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది ప్రభుత్వానికి జవాబుదారిగా పనిచేయాలనీ సూచించారు. ఈ క్రమంలో పలు పనులపై కార్యాలయానికి వచ్చిన ప్రజలు అలాగే భవన నిర్మాణ కార్మికులు తదితరులతో మాట్లాడి సంతృప్తి వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో గుడివాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తుమ్మలచర్ల శ్రీనివాసులు, లీగల్ సెల్ ఎయిడ్ కన్వీనర్ యశోద యామిని, గుడివాడ 2టౌన్ సిఐ చిన్ని నాగప్రసాద్, న్యాయవాదులు చోరగుడి కుటుంబరావు తదితరులు అలాగే మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ నాగబాబు, డిప్యూటీ తహశీల్దారు, పలువురు విఆర్ఓలు తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్'లో విద్యార్థులు, యువత భాగస్వామ్యం కావాలి

**ఎబివిపి రాష్ట్ర కార్యదర్శి యాగంటి వెంకట గోపి పిలుపు**



**విజయవాడ పశ్చిమ మే 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**దేశవ్యాప్తంగా కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మే 7, 2025న నిర్వహించనున్న 'సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్' కార్యక్రమంలో విద్యార్థులు, యువత ఉత్సాహంగా పాల్గొనాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఎబివిపి) రాష్ట్ర కార్యదర్శి యాగంటి వెంకట గోపి పిలుపునిచ్చారు. ఇటీవల కాశ్మీర్లోని పహల్గామ్లో జరిగిన ఉగ్రవాద దాడి, అలాగే సైబర్ దాడులు, శత్రుదేశాల శతృచర్యల నేపథ్యంలో, ఈ మాక్ డ్రిల్ చాలా కీలకమని ఎబివిపి పేర్కొంది.ఈ మాక్ డ్రిల్లో ఎయిర్ రైడ్ హెచ్చరిక సైరీన్ల ప్రయోగం, బ్లాక్ అవుట్ విన్యాసాలు, ప్రజల సురక్షిత తరలింపు సాధనాలు, అలాగే అత్యవసర పరిస్థితులలో యువత, సాధారణ ప్రజలకు రక్షణ పాఠాలు ఇవ్వడం జరుగుతుంది. అంతేకాక, రాడార్ స్టేషన్లు, పవర్ ప్లాంట్లు వంటి కీలక సదుపాయాలను శత్రు దృష్టికి అందకుండా ఉంచే వ్యూహాత్మక క్యామోఫ్లాజ్ సాంకేతికతలపై విన్యాసాలు కూడా నిర్వహించబడతాయని ఆయన తెలిపారు.జాతీయ భద్రత కేవలం రక్షణ దళాల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుని, ముఖ్యంగా యువత బాధ్యత అని ఎబివిపి భావిస్తుంది. పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు అవగాహన, అప్రమత్తత, సిద్ధత కేంద్రాలుగా మారాల్సిన అవసరం ఉందని పేర్కొంది. దేశంలోని విద్యార్థులు, యువత, విద్యాసంస్థలన్నీ ఈ మాక్ డ్రిల్లో చురుకుగా పాల్గొని శిక్షణను తీసుకోవాలని, జాగృతమైన, శాసనబద్ధమైన, భద్రమైన భారత్ నిర్మాణానికి తోడ్పడాలని ఎబివిపి తరుపున గోపి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఎబివిపి జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వీరేంద్ర సింగ్ సోలంకి మాట్లాడుతూ సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్ను ఎబివిపి హర్షంగా స్వాగతిస్తోందన్నారు. ప్రతి విద్యార్థి, ఉపాధ్యాయుడు, పరిపాలనా అధికారులు, పౌరులు సచేతనంగా, పూర్తి నిబద్ధతతో ఈ విన్యాసాల్లో పాల్గొనాలని కోరారని గోపీ గుర్తు చేశారు. సురక్షితమైన, శక్తివంతమైన, ఆత్మనిర్భర భారత్ నిర్మాణంలో తమ పాత్రను నిరూపించుకోవాలన్నారు. అత్యవసర పరిస్థితులకు దేశ ప్రజలు సిద్ధంగా ఉండాలన్నారు. ఉగ్రవాద ఘటనలకు తగిన బదులు ఇవ్వగల శక్తి నేటి భారతదేశానికి ఉందని.. ప్రతి పౌరుడు తన బాధ్యతను తెలుసుకొని, అప్రమత్తంగా ఉండాలని సోలంకి ఇచ్చిన పిలుపు పరిగణనలోకి తీసుకోవాలని గోపి పేర్కొన్నారు.

## "మున్నూరు కాపు" సంఘం అభివృద్ధికి నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయి

**ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్ 6 (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ మున్నూరు కాపు సంఘం నియోజకవర్గ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా నియమితులైన లక్ష్మీ నారాయణ, మున్నూరు కాపు సంఘం కుల బంధువులు సోమవారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ....2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజారిటీతో హ్యాట్రిక్ విజయాన్ని అందించి తన గెలుపులో అత్యంత కీలకంగా వ్యవహరించిన "మున్నూరు కాపు" సంఘం కుల బాంధవులందరికీ ఎల్లవేళలా రుణపడి ఉంటానని, మున్నూరు కాపు సంఘం అభివృద్ధికి తన సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని అన్నారు. మున్నూరు కాపు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన లక్ష్మీ నారాయణ కి సంఘం బలోపేతం, డిమాండ్లను సాధనలో మంచి అవగాహన ఉందని అన్నారు. కుల బంధువులు, సంఘ సభ్యుల సహకారంతో సంఘాన్ని మరింత బలోపేతం చేసే దిశగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి లోని ఎనిమిది డివిజన్లు, నిజాంపేట్ కార్పొరేషన్, దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీ ప్రాంతాలకు చెందిన వివిధ సంఘాల కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతను స్వీకరించిన జోనల్, డిప్యూటీ కమిషనర్ లకు శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ "రాగం"



**శేరిలింగంపల్లి,మే 6 (వార్తాప్రభ)**::శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన హేమంత్ భోర?డే ని,డిప్యూటీ కమీషనర్ వి ప్రశాంతి ని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పూలబొకే ఇచ్చి సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ శేరిలింగంపల్లి డివిజన్ లో నెలకొన్న పలు సమస్యలను, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై జోనల్ కమీషనర్ తో చర్చించామని తెలిపారు.అసంపూర్తిగా మిగిలిపోయిన అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు.

## ఉపాధి హామి తో శ్రామికులకు ఆర్థిక ఊతమిద్దాం

- జిల్లాలో ఈ ఏడాది 80 లక్షల పనిదినాలను కల్పించాలని లక్ష్యం
- మూడువేల పంట కుంటల నిర్మాణం చేపట్టాలి
- జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ



**ఇబ్రహీంపట్నం మే 06(వార్తా ప్రభ ప్రతినిధి)**:జాతీయ ఉ పా ది. హామి పథకం ద్వారా పని కోరిన శ్రామికులకు ఈ ఏడాది జిల్లాలో 80 లక్షల పనిదినాలను కల్పించాలనే లక్ష్యాన్ని పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని, శ్రామికులకు 307 రూపాయల కనీస వేతనం కల్పించి ఆర్థిక ఊతం ఇవ్వాలని మూడు వేల పంట కుంటల తో పాటు నాలుగు వేల ఎకరాలలో ఉద్యాన పంటల పనులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ సంబంధిత అధికారులను ఆదేశించారు. జి ల్లా లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం ద్వారా జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉపాధి హామి పనులను మంగళవారం జిల్లా కలెక్టర్ లక్ష్మీశ ఆకస్మికంగా తనీఖీ చేశారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లి సమీపంలో అమృత సరోవర్ చెరువు పనులను పరిశీలించారు. ఉదయం మోటర్ బైక్పై సుడిగాలి పర్యటనతో ఉపాధి హామి పనులను పరిశీలించిన అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి హామి పథకం ద్వారా చేపట్టిన పనులు అత్యంత పారదర్శకత నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలన్నారు. ఈ ఏడాది శ్రామికులకు 80 లక్షల పని దినాలను కల్పించాలన్నది లక్ష్యం కాగా ఇప్పటి వరకు 25 లక్షల పని దినాలను కల్పించడం జరిగిందన్నారు. ఉపాధి హామి ద్వారా మూడు వేల పంట కుంటలను నిర్మించాలని లక్ష్యంగా నిర్ధేశించామని, పంట కుంటల నిర్మాణం పూర్తి చేయాలని పంట కుంటల నిర్మాణం వలన కురిసిన వర్షపు నీటిని రైతులు నిల్వ చేసుకుని మొక్కల పెంపకానికి ఉపయోగించుకోవడంతో పాటు భూగర్భ జలాల పెంపుకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. పనులు నిర్వహిస్తున్న ప్రదేశాలలో శ్రామికులకు వేసవి షేడ్లను, త్రాగునీరు ఏర్పాటు చేయాలని, అత్యవసర మందులతో కూడిన మెడికల్ కిట్లను ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఉపాధి హామి పనులలో భాగంగా అమృత సరోవర్ చెరువుల తవ్వకం, కందకాల తవ్వకం, రూఫ్ వాటర్ హర్వెస్టింగ్ స్టక్చర్ల నిర్మాణం, కమ్యూనిటీ సోప్ పిట్ల నిర్మాణం, చెరువు, కాలువ గట్లపై మొక్కల పెంపకం చేపట్టాలన్నారు. ఉపాధి హామి ద్వారా రైతులకు ఆర్థిక ఊతం కల్పించడంలో జిల్లాను అగ్రగామిగా నిల్పి ప్రభుత్వం ఆశించిన ఫలితాలను సాధించడంలో అధికారులు సిబ్బది సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

ఉపాధి హామి పనుల పరిశీలనలో కలెక్టర్ వెంట జాతీయ ఉపాధి హామి పథకం ప్రాజెక్టు డైరెక్టర్ ఎ. రాము, ప్రమీళ, రమాదేవి, ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ సతీష్ చంద్ర, జనార్ధన్, ఉపాధి హామి సిబ్బంది ఉన్నారు.

# టి.కే పాడులో కిశోరి వికాసం శిక్షణ



**చేజర్ల మే 06 (వార్తాప్రభ)** మండలంలోని కోటితీర్థం సచివాలయం పరిధిలోని తూర్పుఖంభం పాడు గ్రామ అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం కిషోరి వికాసం కార్యక్రమమును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 11 నుండి 15 సంవత్సరాలు మరియు 16 నుండి 18 సంవత్సరాల బాల బాలికలను రెండు గ్రూపులుగా విభజించా మన్నారు.ఈ అవగాహన కార్యక్రమాలు వారానికి రెండు రోజులు ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలన గురించి అలాగే ఆరోగ్యం ఆహారపు అలవాట్లు వ్యక్తిగత పరిశుభ్రత గుడ్ టచ్ బ్యాడ్ టచ్ బాలికల పరిరక్షణకు అందుబాటులో వున్న చట్టాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీసు వి.ప్రసన్న ఏఎన్ఎం ఈ.మస్తానమ్మ అంగన్వాడి టీచర్లు సి హెచ్.పద్మావతి ఎం.వెంకట రత్నమ్మ మరియు ఆశా వర్కర్ పద్మ వరలక్ష్మి పాల్గొన్నారు

# అక్రమ తూములు తొలగించకుండా....

**న్యూ ఇరాలి డ్రైన్ కి మాత్రమే యూటీ ప్రతిపాదనలు ఏమిటి..?**

**పాలకాయ తిప్ప ఔట్ పాల్స్ స్లూయిస్,నిర్మాణం రత్నకోడు అక్రమ తూముల తొలగింపు తర్వాత యూటీ నిర్మించడమే శ్రేయస్కరం**



**కోడూరు, మే 6 (వార్తా ప్రభ) :**కోడూరు మండల పరిధిలోని ఇరాలి గ్రామం వద్ద రత్నకోడు మేజర్ డ్రైన్ నుంచి న్యూ ఇరాలి డ్రైన్ లోకి అక్రమంగా వేసిన తూములు తొలగించకుండా న్యూ ఇరాలి డ్రైన్ పై 14 నెంబర్ పంట కాలువ వద్ద యూటీ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించడం ఏమిటని రైతు సంఘం నాయకులు రేపల్లే యోగ ప్రకాష్ ప్రశ్నించారు.మంగళవారం యోగప్రకాష్ , దిగుప్రాంత రైతులు పాత్రికేయులతో మాట్లాడుతూపాలకాయ తిప్ప అవుట్ పాల్స్ స్లూయిస్ నిర్మాణం, రత్నకోడు నుంచి వేసిన అక్రమ తూములు తొలగింపు, పనులు చేపట్టిన తర్వాతే న్యూ ఇరాలి డ్రైన్ కి యూటీ ఏర్పాటు చేయాలని లేకుంటే ఈ ముంపు రెట్టింపు అవుతుందని తెలిపారు. పంట కాలువుల కింద వేలాది ఎకరాలు ముంపుకు గురై రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ,వారి కుటుంబాల మనుగుడ నేడు అగమ్య గోచరంగా ఉందన్నారు.ప్రస్తుతం రామకృష్ణాపురం హంసలదీవి పరిపీలోని నీటి సంఘాల అధ్యక్షులుగా ఎన్నికైన, ఇజ్జినేని శివాజీ, గంజాల సుందర రావు, తూర్పు కృష్ణ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్గా ఎన్నికైన దేవన బోయిన వెంకటేశ్వరరావు ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించి, స్థానిక ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ కు ఈ సమస్య ను పూర్తిగా వివరించి వెంటనే అక్రమతూములు తొలగించి, అవుట్ పాల్స్ నిర్మాణానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైతులు జొన్నలగడ్డ గోపాలరావు, నాదెళ్ల ఈశ్వరరావు, చక్కా వెంకటేశ్వరావు, బాలగోపాల రామకృష్ణారాజు పాల్గొన్నారు.

# ఆరిగ వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న జనసేన నేతలు



**కోడూరు, మే 6 (వార్తా ప్రభ) :**కోడూరు మండల పరిధిలోని ఉల్లిపాలెం గ్రామానికి చెందిన ఆరిగ చిన్న బాబురావు- అనూజ దంపతుల కుమారుడు రాజ్ కోటి- సాత్విక స్టిల్లా వివాహ వేడుకల్లో కోడూరు మండల జనసేన పార్టీ నేతలు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కోడూరు మండల జనసేన పార్టీ అధ్యక్షులు మరే గంగయ్య జిల్లా కార్యదర్శి కొండవీటి సునీత, కోడూరు పట్టణ అధ్యక్షులు కోట రాంబాబు, సిద్దినేని అశోక్ నాయుడు పూత బోయన కరుణ్ కుమార్, పూత బోయన సీతారత్న సాయిబాబు , బచ్చు వెంకటేష్, ముద్దినేని చంద్రావు, కాగిత రామారావు, అప్పికట్ల వినోద్, కమతం నరేష్, సత్యనారాయణ, పలువురు జనసేన పార్టీ నేతలు పాల్గొన్నారు.

# ఎల్ ఓ సి ను బాధిత కుటుంబ సభ్యులకు అందజేసిన ఎమ్మెల్యే



**జగ్గయ్యపేట మే 6 (వార్తప్రభ)** మండలం గౌరవరం గ్రామానికి చెందిన షేక్ చాంద్ భి అనారోగ్య ంతో బాధపడుతూ తమకు మెరుగైన వైద్యం చేయించుకునేందుకు ఆర్థిక స్తోమత సరిగా లేక చాంద్ భి కుటుంబ సభ్యులు జగ్గయ్యపేట పట్టణంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య కి విన్నవించడంతో అందుకు స్పందించిన ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య వెంటనే ప్రభుత్వం తరఫున వారికి 60,000 విలువ గల ఎల్ ఓ సి ను మంజూరు చేయించారు. ఈ సందర్భంగా మంగళవారం ఎమ్మెల్యే వారి నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు ఎల్ ఓ సి ను అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య కి బాదిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముత్తవరపు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# నగర ప్రజలకు నీటి సమస్యను రానీయం

**-మంత్రి కొల్లు రవీంద్ర**



**మచిలీపట్నం మే 6 (వార్తాప్రభ ప్రతినిధి)**నగర ప్రజలకు నీటి సమస్య తలెత్తకుండా చూడటమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర గనులు, భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు.మంగళవారం ఉదయం ఆయన నగర పరిధిలోని మాచవరం రెండవ డివిజన్లో దాదాపు రూ.2.68 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన 500 కిలో లీటర్ల సామర్థ్యం గల ఎలివేటెడ్ లెవెల్ సర్వీస్ రిజర్వాయరును జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ బండి రామకృష్ణ, ఇతర నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ఈ ప్రాంతంలో నూతనంగా నిర్మించిన ఈ ఓవర్ హెడ్ ట్యాంక్ ద్వారా దాదాపు ఐదు లక్షల లీటర్లను నిల్వ చేసి నగర ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు. ఈ రిజర్వాయరును నిర్మించడానికి 2014లో అమృత్ పథకం కింద కోట్లాది రూపాయల నిధులను మంజూరు చేయించి పనులు చేపట్టినప్పటికీ తర్వాత వచ్చిన ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా కనెక్షన్లు ఇవ్వకపోవడంతో మాచవరంతో పాటు గిలకలదిండిలోని రెండు ట్యాంకులు నిరుపయోగంగా ఉండిపోయాయన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మిగిలిన పనులను పూర్తి చేసి నగర ప్రజలకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. మచిలీపట్నం నియోజకవర్గంలో 14 ప్రాంతాలలో రిజర్వాయర్లను ఏర్పాటు చేసుకున్నామని, భవిష్యత్తులో అవసరం మేరకు మరిన్ని రిజర్వాయర్ లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.గతంలో కూడా 200 ఎకరాలలో తరకటూరు సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ను అప్పటి టిడిపి ప్రభుత్వ దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు హయాంలోనే ఏర్పాటు చేశామని మంత్రి గుర్తు చేశారు. తర్వాత 2014%-%19 టిడిపి ప్రభుత్వ హయాంలో తరకటూరు పైపులైన్లకు పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టి నీటి వృధాను అరికట్టామన్నారు.అదేవిధంగా నీటిని శుద్ధి చేయడానికి రూ.16 కోట్ల వ్యయంతో నగరంలో ప్లాంట్ ను ఏర్పాటు చేశామన్నారు. వేసవి దృష్ట్యా ఎక్కడా కూడా నీటి సమస్య తలెత్తకూడదనే ఉద్దేశంతో ఇటీవల దాదాపు వెయ్యి హార్స్ పవర్ సామర్థ్యం గల మోటార్లను పెట్టి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ను నింపామని, దీనివల్ల బందరు పట్టణంతోపాటు బందరు మండలం, పెడనకు రాబోయే రెండు నెలలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సరిపోయినంత నీటి లభ్యత ఉందని మంత్రి తెలిపారు.జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ బండి రామకృష్ణ మాట్లాడుతూ వేసవి దృష్ట్యా మంత్రి ముందుచూపుతో రాబోయే 70 రోజులకు బందరు నియోజకవర్గ ప్రజలకు నీటి సమస్య తలెత్తకుండా సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను నింపారని అన్నారు. ప్రజల అవసరాలను తీర్చడంలో కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెడుతుందనడంలో ఇదే నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె నాని, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, నగర మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, కూటమి నాయకులు మాదివాడ రాము తదితర నాయకులు పాల్గొన్నారు.

# కంటి తుడుపు సమావేశాలు





**కంకిపాడు మే 6 (వార్తా ప్రభ, ప్రతినిధి)**తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మహానాడు వేడుక నిర్వహించే లోపు గ్రామ కమిటీల ప్రక్రియ పూర్తి చేయాలని అధిష్టానం నుంచి ఆదేశాలు రావడంతో. మండలంలో గ్రామ కమిటీల ఎంపిక ప్రక్రియ మొదలుపెట్టారు. దీనిలో భాగంగా ఎమ్మెల్యే బోడె ప్రసాద్ రెండు కమిటీలను ఏర్పాటు చేసి కమిటీలకు మండలంలోని గ్రామాలను విభజించి బాధ్యతలు అప్పగించారు. ఈ కమిటీల యొక్క ముఖ్య ఉద్దేశం ఆయా గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు, బూత్ కన్వీనర్లు, యూనిట్ ఇన్చార్జిలు, కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జిలతో సమావేశం నిర్వహించి కమిటీ ప్రక్రియ పూర్తి చేయాలి. కానీ కమిటీ సభ్యులు నిర్వహించే సమావేశాలు దీనికి విరుద్ధంగా ఉన్నాయని ఆరోపణలు వస్తున్నాయి. ఆయా గ్రామాల్లో గ్రామ పార్టీ అధ్యక్షుడిగా కులాల వారీగా పేరు ముందుగానే ఖరారు అయినా కమిటీ వారు ఏమీ తెలియనట్లు కంటి తుడుపు సమావేశాలు నిర్వహిస్తున్నారని తెలుగు తమ్ముళ్లు బాహాటంగా చెప్పుకుంటున్నారు. ఈ మాటలకు బలం చేకూరుస్తూ సోమవారం తెన్నేరు గ్రామంలో నిర్వహించిన గ్రామ కమిటీ ఎంపిక సమావేశం రసాభాసగా మారింది. సమావేశంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు ప్రస్తావన కమిటీ వారు తీసుకురాగా. అక్కడ ఉన్న కార్యకర్తలు దళితులకు అవకాశం ఇవ్వాలని కోరారు. మరి కొందరు బీసీలకు ఇవ్వాలని కోరారు. మరికొందరు మూడో వ్యక్తి పేరు ప్రస్తావించారు. ముందుగా కమిటీ వారు అనుకున్న అభ్యర్థిని నియమించే ప్రక్రియలో భాగంగా అక్కడ ఉన్న కార్యకర్తలతో ఓటింగ్ నిర్వహించగా ఎక్కువ శాతం బీసీ సామాజిక వర్గం కుటుంబరావుని ఎన్నుకున్నారు. దీంతో అక్కడ ఉన్న కార్యకర్తలు అధ్యక్షుడుగా పలుమార్లు చేసిన వారికి అవకాశం లేదని పార్టీ అధిష్టానం చెబుతుంటే. రెండుసార్లు గ్రామ పార్టీ అధ్యక్షుడిగా చేసిన వారికి ఎలా అధ్యక్ష పదవి ఇస్తారని ప్రశ్నించారు???. సమావేశం నిర్వహిస్తున్నట్టు పూర్తిస్థాయిలో కార్యకర్తలకు సమాచారం లేదని, వారికి అనుకూలంగా ఉన్న వారిని పిలిపించుకొని సమావేశం నిర్వహించి అభ్యర్థిని ఖరారు చేశారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రమైన కంకిపాడులో కంకిపాడు గ్రామ కమిటీ ఎంపిక కోసం సమావేశం నిర్వహించారు. దీనిలో భాగంగా బూత్ కన్వీనర్లు, క్లస్టర్ ఇన్చార్జిలు, వారికి అనుకూలంగా ఉన్న కార్యకర్తలు సుమారు 20 మందితో సమావేశం నిర్వహించారు. సమావేశం గురించి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలకు సమాచారమే లేదని ఆరోపణలు. కమిటీ వారు అధ్యక్షులుగా ఎవరు ఇంట్రెస్ట్ గా ఉన్నారని ప్రస్తావించగా ఇద్దరు బీసీ అభ్యర్థులు, ఒక బీసీ మహిళ, ఇద్దరు ఓసి అభ్యర్థులు ముందుకు వచ్చారు, వీరులో ఒకరిని ఓటింగ్ ప్రక్రియ ద్వారా ఎంపిక చేయాలి. కానీ కమిటీ వారు ముందుగా వారు అనుకున్న అభ్యర్థికి అధ్యక్ష పదవి కట్టబెడదామని ఒకక్కెరతో బుజ్జగింపులు, బెదిరింపులు నిర్వహించిన ముగ్గురు అభ్యర్థులు వినకపోవడంతో ఎవరు పేరు ఖరారు చేయకుండా ఎమ్మెల్యే నిర్ణయానికి కట్టుబడి ఉండాలని సమావేశం ముగించారు. బీసీ సామాజిక వర్గం వ్యక్తికి అధ్యక్ష పదవి ముందుగా ఖరారు అయినట్లు సమావేశం నిర్వహించే కమిటీ వారికి తెలిసిన ఏమీ తెలియనట్లు సమావేశం నిర్వహించడంఏమిటని, ముందుగా గ్రామ పార్టీ అధ్యక్షులుగా పేర్లు ఖరారు అయినప్పుడు ప్రకటించవచ్చు కదా.... నామ్ కి వాస్తే సమావేశాలు పెట్టి మా మనోభావాలను కించపరుస్తున్నారని, ఆశావహుకుల ఆశలపై నీళ్ళు జల్లుతున్నారని పెద్ద ఎత్తున కార్యకర్తల్లో విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. నియోజకవర్గం ఎమ్మెల్యే రేపటి పార్టీ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని గ్రామ కమిటీల ఎంపిక సజావుగా సాగేలాగా చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నారు.

# గుడివాడ మానవతా సంస్థ ఆధ్వర్యంలో "అన్నదానం"



**గుడివాడ : మే 6 (వార్తాప్రభ ప్రతినిధి)**మంగళవారం మధ్యాహ్నం ఎ.జి.కె హైస్కూల్ ప్రక్కనగల అన్నాకేంటీన్ నందు, కట్నేని సాంబశివరావు 6 వ వర్ధంతి సందర్భంగా ఆయన సతీమణి రాణి (పెదఅవుటపల్లి గ్రామం, వుంగుటూరు మండలం, (కృష్ణాజిల్లా) కుమారులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. పెద్ద కుమారుడు వెంకటేష్, చిన్న కుమారుడు యోగేష్ ఆస్ట్రేలియాలలో కుటుంబాలతో స్థిరపడ్డారు. సాంబశివరావు గారి ఆత్మకు శాంతి కలగాలని, కుమారులు భవిష్యత్తులో ఇంకా అభివృద్ధి పొంది ఇలాంటి మంచి పనులు చెయ్యాలని మానవతా సంస్థ అభిలషిస్తున్నది. వారి కుటుంబానికి మానవతా స్వచ్ఛంద సేవాసంస్థ, గుడివాడ వారు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి క్రష్ణాజిల్లా అధ్యక్షురాలు దండమూడి జయలక్ష్మి, గుడివాడ మానవతాశాఖ వైస్ ప్రెసిడెంట్ దండమూడి సీతారామస్వామి, కార్యదర్శి నందమూరి పద్మజ, కార్యవర్గసభ్యులు ఘంటసాల రామకృష్ణ, మానవతాసభ్యులు బ్రహ్మయ్య, చిన్నం గంగాధరరావు, సత్యనారాయణ దాసు, జాయింట్ సెక్రటరీ చలువాది మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద బాధితులకు మెరుగైన వైద్యం

**బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే కృష్ణప్రసాద్**



**ఇబ్రహీంపట్నం మే 06 (వార్తా ప్రభ ప్రతినిధి):** మండల పరిధిలోని మూలపాడు వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న బాధితులను మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ మంగళవారం పరామర్శించారు. వారు పూర్తిగా కోలుకునేవరకు మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి వైద్యులను కోరారు. వైద్యులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. వారు కోలుకునే వరకు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలని కోరారు. మహిళల కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యంగా ఉండాలని సూచించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.ఇబ్రహీంపట్నంకు చెందిన 9 మంది మహిళా వ్యవసాయ కూలీలు పనుల నిమిత్తం ఆటోలో వెళ్తూ ఇబ్రహీంపట్నం మండలంలోని మూలపాడు వద్ద జాతీయ రహదారిపై సోమవారం రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఈ ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందగా, మరో ఏడుగురు కూలీలు తీవ్రంగా గాయపడ్డారు.ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాడేరు సచివాలయ పరిధిలో కిశోరి వికాసం శిక్షణ

**గొల్లపల్లి -1 లో కిశోర బాలికలకు పలు విషయాలపై అవగాహన**



**చేజర్ల మే 06 (వార్తాప్రభ)** మండలంలోని పాడేరు సచివాలయం పరిధిలోని గొల్లపల్లి అంగన్వాడీ కేంద్రాలలో ఆత్మకూరు ఐసిడిఎస్ సిడిపిఓ ఆదేశానుసారం చేజర్ల సెక్టార్ సూపర్వైజర్ సి హెచ్ సురేఖ సూచనల మేరకు మంగళవారం కిశోరి వికాసం శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు మాట్లాడుతూ 15 నుండి 18 సంవత్సరాల వయసు గల బాలికలు గ్రూపులుగా విభజించడం జరిగినదని తెలిపారు.ఆ గ్రూపులోని సభ్యులు తమ తోటి వారితో నేర్చుకున్న విషయాలను ఒకరికి ఒకరు పంచుకోవాలని అలాగే ఇతరులను గ్రూపులో చేరేలా ప్రోత్సహించాలని తెలిపారు.అలాగే ఐరన్ మరియు విటమిన్ సి సమృద్ధిగా ఉన్న సమతుల్య ఆహారం తీసుకోవడం మరియు మంచినీరు తాగటం వలన కలిగే ప్రయోజనాలను కౌమార దశలో ఉన్న కిశోర బాలికలు పాటించాల్సిన కీలక నియమాలను ఈ వేసవి శిక్షణ కార్యక్రమంలో తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పి.పద్మ బి.విజయకుమారి షాహినా బాను తిరుపతమ్మ మరియు పాడేరు సచివాలయం పరిధిలోని కిషోరి బాలికలు పాల్గొన్నారు.

# చర్చలకు సిద్ధం - సిహెచ్ఓ లు

**కోనేరు సెంటర్ నుండి ధర్నా చౌక్ వరకు ర్యాలీ....**

**మానవ హారాలు.**

**జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం**



**మచిలీపట్నం,మే 6 (వార్తాప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం విలేజ్ క్లినిక్ ఆఫీసర్లు తమ హక్కుల కోసం గత 9 రోజులుగా సమ్మె చేస్తున్నారు. మంగళవారం కోనేరు సెంటర్ నుండి రాజా గారి సెంటర్, రేవతి సెంటర్ ,బస్టాండ్ జిల్లా కోర్టు సెంటర్ ,లక్ష్మీ టాకీస్ సెంటర్ మీదుగా ధర్నా చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో 200 మంది విలేజ్ క్లినిక్ ఆఫీసర్లు పాల్గొన్నారు. రేవతి సెంటర్, లక్ష్మీ టాకీస్ సెంటర్లో మానవహారం ఏర్పడి తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విలేజ్ క్లినిక్ ఆఫీసర్ లు మాట్లాడుతూ గత నెల 16వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం విలేజ్ క్లినికల్ ఆఫీసర్లు సమ్మె చేస్తున్నామని అన్నారు. తమ డిమాండ్లు నెరవేరే వరకు సమ్మెను కొనసాగిస్తామని అన్నారు. ఆరు సంవత్సరాలు విధులు నిర్వహించిన ప్రతి సిహెచ్ఓ ను ప్రతి ఒక్కరినీ రెగ్యులర్ చేయాలని అన్నారు. ఈపీఎఫ్ లో కట్ చేసి ఇన్సెంటివ్ కాల వ్యవస్థలో ఇవ్వాలని కోరారు.వైద్య శాఖ మంత్రి విలేజ్ క్లినికల్ ఆఫీసర్ పై చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని కోరారు. ప్రభుత్వం తో చర్చించడానికి విలేజ్ క్లినిక్ ఆఫీసర్ల రాష్ట్ర కమిటీ సిద్ధంగా ఉందన్నారు. ర్యాలీ అనంతరం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సందీప్ కుమార్, నాగబాబు ,ఝాన్సీ రాణి, ఉదయ్ కిరణ్, శిన్ని ప్రియా, మణికంఠ, స్టీవెన్సన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రసాద్ రావు ను పరామర్శించిన దారపనేని



**కనిగిరి మే 6 వార్తా ప్రభ ప్రతినిధి**కనిగిరి నియోజకవర్గం కనిగిరి పట్టణంలోని విశ్రాంత మండల అభివృద్ధి అధికారి, చీమలమర్రి ప్రసాద్ రావు ను కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా దారపనేని ప్రసాద్ రావు తో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుని, కీర్తిశేషులు కనిగిరి మాజీ శాసనసభ్యులు ఇరిగినేని తిరుపతి నాయుడుకు ప్రత్యేక సలహాదారుని గా 15 సంవత్సరాలు విశిష్ట సేవలు అందించారని, 2009 నుండి 2014 వరకు ప్రస్తుత కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కి సలహాదారునిగా సేవలందించారని దారపనేని కొనియాడారు. వారి కుటుంబ సభ్యులు ప్రసాద్ రావు సతీమణి, కుమారునితో దారపనేని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. షేక్ హజరత్ అలీ, మిరియం సుబ్బరాయుడు, ధనియాల తిరుపతి రావు ప్రసాద్ రావు ను పరామర్శించిన వారిలో ఉన్నారు.

# నేడు టిటిడి పాలక మండలి అత్యవసర సమావేశం

**తిరుపతి :మే 06 (వార్తా ప్రభ ప్రతినిధి)** తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సమావేశం రేపు అనగా బుధవారం ఉదయం తిరుమలలోని అన్నమయ్య భవన్లో జరగనుంది. రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు అత్యవసరంగా బోర్డు సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు సమాచారం. తిరుపతిలోని అలిపిరి ప్రాంతంలో ముంతాజ్ హోటల్కు కేటాయించిన స్థలాన్ని రద్దుచేసి ప్రత్యామ్నాయ స్థలాన్ని కేటాయించేందుకు పాలకమండలిలో ప్రధాన అజెండాగా చేర్చనున్నారు. ప్రధాన రహదారికి అటువైపునున్న 20 ఎకరాల స్థలాన్ని కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది. దీంతోపాటుగా శ్రీవారి భక్తుల సౌకర్యార్థం తిరుపతి రైల్వే స్టేషన్ ఆర్టిసి బస్టాండ్ ల నుండి శ్రీవారి మెట్టు మార్గానికి ఉచితంగా టీటీడీ ఎలక్ట్రికల్ బస్సులను నడిపేందుకు నిర్ణయించిన నేపథ్యంలో సుమారు 20 ఎలక్ట్రికల్ బస్సులను టిటిడి కి తెప్పించేందుకు పాలకమండలిలో ఆమోదం తెలుపనున్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188